## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాజీపేట్ అర్బన్: నగర వ్యాప్తంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుంది. కాజీపేట మండలం న్యూశాయంపేటలోని 11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని హనుమకొండ డీఈఈ సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూశాయంపేట పరిధిలోని మోక్ష విల్లాస్, నేచర్ క్యూర్ హాస్పిటల్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

కాజీపేట: మరమ్మతుల కారణంగా వరంగల్ నక్కలపల్లి ఫీడర్ 11కేవీ కింద ఉన్న మొగిళిచర్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టీజీ ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ డీఈ శంకేసి మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధి భీమారంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. భీమారంలోని అంబా కాంప్లెక్స్, దుర్గాకాలనీ, సంతోషిమాత దేవాలయం, గ్రామపంచాయతీ, మసీదు, బొడ్రాయి ప్రాంతాలతో పాటు సత్యసాయి కాలనీ, బ్యాంక్ కాలనీ, కాకతీయ కాలనీ, యాదవనగర్, రుద్రమ్మదేవి కాలనీల్లో ఉదయం 8.30గంటల నుంచి 11.30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

### నేడు నృత్యోత్సవం

హన్మకొండ కల్చరల్: హనుమకొండకు చెందిన సద్గురు శ్రీశివానంద నృత్యమాల ఆధ్వర్యంలో నృత్యోత్సవం -2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శ్రీశివానంద నృత్యమాల నృత్య గురువు బొంపల్లి సుధీర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం సాయంత్రం జరగనున్న నృత్యోత్సవంలో శివానంద నృత్యమాల శిష్యబృందం సభ్యులు నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

### నేడు 'యు బ్లడ్'పై అవగాహన



హన్మకొండ చౌరస్తా: ప్రపంచ రక్తదాతల దినోత్సవం (జూన్ 14) సందర్భంగా హనుమకొండలోని కూరపాటి ఆస్పత్రిలో 'యుబ్లడ్ యాప్' పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్ తెలిపారు. ఈ మేరకు ఆస్పత్రి ఆవరణలో యాప్ వాల్‌పోస్టర్లను సిబ్బందితో కలిసి గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉండే రోగులకు ఈ యాప్ ద్వారా రక్తదాతను అందించవచ్చని చెప్పారు. యుబ్లడ్ యాప్ ఫౌండర్ డాక్టర్ జగదీష్‌బాబును సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కూరపాటి రాధిక, వైద్య సిబ్బందిచ తదితరులు పాల్గొన్నారు.

### రేపు అవగాహన సదస్సు

హన్మకొండ కల్చరల్: ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్షుడు డాక్టర్ అనసూరి చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండలోని వడ్డేపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్‌మెంట్‌లోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### వాహనాలకు సైరన్లు అమర్చితే చర్యలు

కాజీపేట: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు అమర్చితే బాధ్యులపై చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ నాగబాబు హెచ్చరించారు. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశం మేరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించడం వల్ల వారు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అధిక శబ్దాలు వచ్చేలా వాహనాలకు సైలెన్సర్లు బిగించే వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

### వాటర్ ట్యాంకు ఏర్పాటు



హసన్‌పర్తి: గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి తమ సంస్థ చేయూత నందిస్తోందని గ్లోబల్ కొలాబరేషన్ ఇన్స్టిట్యూట్ సంస్థ చెర్మన్ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా తాగునీటి సౌకర్యాన్ని గురువారం ప్రారంభించారు. హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామాల్లో వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానికులు జయకిశోర్, శోభారాణి, రాజబాబు పాల్గొన్నారు.

# భయపెడుతున్న భవనాలు

- శిథిలావస్థకు చేరి కూలేలా ఉన్న పాత ఇళ్లు

నగరంలో పదుల సంఖ్యలో శిథిలావస్థకు చేరిన ఇళ్లు దర్శనమిస్తున్నాయి. వర్షాకాలంలో అవి కూలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈక్రమంలో అలాంటి ఇళ్లను అధికారులు ముందస్తుగా గుర్తించి కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరగక ముందే చర్యలు చేపట్టాలని పలువురు వేడుకుంటున్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్లు హనుమకొండ, వరంగల్





వరంగల్ : వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తాకు వెళ్లే రోడ్డులో శిథిలావస్థకు చేరిన ఇళ్లు





హనుమకొండ : రాయపురలో శిథిలావస్థకు చేరి కూలేలా ఉన్న పాత భవనాలు



వరంగల్: మండి బజార్‌లో..



వరంగల్ : పోచమ్మ మైదాన్ నుంచి వరంగల్ చౌరస్తాకు వెళ్లే దారిలో..

## విద్యాసదస్సును విజయవంతం చేయాలి

విద్యారణ్యపురి: గజ్వేల్‌లో ఈనెల 16న మహతి ఆడిటోరియంలో నిర్వహించనున్న విద్యాసదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నబోయిన తిరుపతి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా టీపీటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఆవరణలో విద్యాసదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసదస్సులో సంక్షేమంలో సామాజిక విలువలు అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, విద్యారంగ సంక్షోభం కర్తవ్యాలు అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఆటపాట మాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకురాలు విమలక్క ప్రసంగిస్తారని తెలిపారు. టీపీటీఎఫ్ మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకుడు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ బాధ్యులు

ప్రకాశ్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రఘుపతి, జిల్లా జనరల్ సెక్రటరీ గొడిశాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రగిరి లక్ష్మణ్, బాధ్యులు భాస్కర్, రవీందర్, రమేష్ పాల్గొన్నారు.

## 'నీట్' ఫలితాలపై విచారణ చేపట్టాలి



ధర్నా చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

ఖిలా వరంగల్: నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద ఏఐఎస్‌ఎఫ్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం, వారందరి పరీక్ష కేంద్రం ఒక్కటే కావడం పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఏఐఎస్‌ఎఫ్ శివ, అభిరామ్, రాజు, సంతోష్, రమేష్, ప్రభాస్ పాల్గొన్నారు.

## బీసీల మహా ధర్నాను విజయవంతం చేయాలి

న్యూశాయంపేట: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి సభ డిక్లరేషన్‌లో పొందుపరిచిన కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు వంటి అంశాల సాధన కోసం ఈనెల 15న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద బీసీ ఐక్య కులసంఘాల వేదిక ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. ఈమేరకు బీసీల మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. హనుమకొండ బాలసముద్రం సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన బహుజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. సమావేశంలో



సమావేశంలో వివిధ సంఘాల నాయకులు

సంఘాల నాయకులు డాక్టర్ కొంగ వీరస్వామి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, కొంతం కృష్ణ, కూనూర్ రంజిత్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, సుందర్ రామ్, కేడల ప్రసాద్, జంపాల విశ్వ, సైదులు, శ్రీధర్, రాజు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీ



యూనిఫాం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సువర్ణ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింగరావు

ఖిలా వరంగల్: తూర్పు కోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెడ్‌మాస్టర్ రాజు ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫాం, పాఠ్య పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ వేల్పు గొండ సువర్ణ హాజరై మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద రూ.3.30 లక్షల వ్యయంతో ఇనుప తలుపులు, ప్రహరీ, నీటి సౌకర్యం, టాయిలెట్లు, హ్యాండ్ వాష్ బేసిన్, వాటర్ సంపు, విద్యుత్ సరఫరా వంటి పనులు చేపట్టినట్లు వివరించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, విజయ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

**బాపూజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో..**

కాజీపేట రూరల్: కాజీపేట బాపూజీనగర్‌లోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు గురువారం పాఠ్య పుస్తకాలు, యూనిఫాంను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'మండల టాపర్'కు అభినందనలు



భువనకృతిని అభినందిస్తున్న సంఘం బాధ్యులు

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌కు చెందిన మడుపోజు భువనకృతి కృష్ణకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివింది. ఇటీవల విడుదలైన పరీక్షల ఫలితాల్లో ఆమె 10/10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిల్చింది. ఈమేరకు వరంగల్ శివనగర్‌లోని నందీశ్వర గార్డెన్‌లో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ వరంగల్, హనుమకొండ జిల్లా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అభినందించారు. కార్యక్రమంలో భారతీయ విశ్వకర్మ పరిషత్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు రాచమల్ల పున్నమాచార్యులు, ఉపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, విశ్వకర్మ జిల్లా అధ్యక్షుడు కొండోజు వీరచారి, ప్రధాన కార్యదర్శి శంకరాచారి, వెంకటేశ్వర్లు, సంతోష్ కృష్ణాజీ, రవీంద్రచారి, బుచ్చి రాములు, చిరంజీవి, శ్రీనివాస్, లావణ్య, నానమ్మ, తాతయ్య, మణెమ్మ, ఆనందాచారి పాల్గొన్నారు.

### 'మార్నేని'కి అధికారుల సన్మానం

కాజీపేట: తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్‌గా ఎంపికైన మార్నేని రవీందర్ రావును వరంగల్ డీసీసీ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగస్తులు గురువారం సన్మానించారు. నాబార్డు డీడీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9 డీసీసీబీలకు చెందిన సీఈఓలు, సీఈఓలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. వరంగల్ డీసీసీబీ సీఈఓ వజీర్ సుల్తాన్, నల్గొండ ఖమ్మం జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రవీందర్‌రావును సన్మానిస్తున్న ఉద్యోగులు

### కామన్ సీనియార్టీ ప్రకారం పదోన్నతికి అవకాశం కల్పించాలి

విద్యారణ్యపురి: డీఎడ్, బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులందరికి కామన్ సీనియార్టీ ప్రకారం ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయ పోస్టులకు పదోన్నతి కల్పించాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఎల్ఎఫ్ఎల్ పోస్టులకు పదోన్నతికి అవకాశం కల్పించకపోవడం సరికాదని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా ఎలాంటి పదోన్నతి లేకుండా మెజార్టీ ఉపాధ్యాయులు నిరీక్షిస్తున్నారని తెలిపారు. కొందరు ఉద్యోగ విరమణ కూడా చేశారని పేర్కొన్నారు. అందరికీ న్యాయం చేసేవిధంగా మానవీయ కోణంలో ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. బీఈడీ చేసిన ఉపాధ్యాయులు ఎస్‌జీటీ పోస్టుకు అర్హులైనప్పుడు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులకు ఎందుకు అర్హులు కారో ఆలోచించాలని కోరారు.

### మార్కెట్ ఉద్యోగిపై విచారణ

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఉద్యోగితో పాటు ఆ సమయంలో విధులు నిర్వహించిన ఉన్నత శ్రేణి కార్యదర్శిపై మార్కెటింగ్ శాఖ డీడీఎం రాజునాయక్ గురువారం విచారణ చేపట్టారు. వారిద్దరిపై ఓ దినపత్రికలో వచ్చిన కథనంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపినట్లు రాజు నాయక్ తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని వివరించారు.

### కేయూ హాస్టళ్ల డైరెక్టర్‌కు అభినందన



రాజ్‌కుమార్‌ను అభినందిస్తున్న నాయకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ హాస్టళ్ల డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గణిత విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్‌ను కేయూ ఇంజనీరింగ్ కళాశాల ఉద్యోగ సంఘం నాయకులు గురువారం కలిసి అభినందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మంద శ్యామ్, శోభన్‌కుమార్, విజయ్‌రావు, నాగరాజు, మల్లికార్జున్, సాంబమూర్తి, రణధీర్, బుచ్చయ్య, శివుడు తదితరులు పాల్గొన్నారు.

### నియామకం

కాశిబుగ్గ: పద్మశాలి సంఘం 20వ డివిజన్ అధ్యక్షుడిగా కాశిబుగ్గకు చెందిన ములక సురేష్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు సంఘం జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్ గురువారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి నాయకులు గోరంటల రాజు, వేముల నాగరాజు, బాసాని శ్రీనివాస్, కోట సతీష్ ఉన్నారు.

## జర్నలిస్టులకు క్రీడలతో పని ఒత్తిడి దూరం



జర్నలిస్టులతో ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు



3కే రన్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కేయూ క్యాంపస్: నిత్యం బిజీబిజీగా ఉండే జర్నలిస్టులకు క్రీడలతో పని ఒత్తిడి కాస్త దూరమవుతుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జర్నలిస్టులకు క్రికెట్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ తాను మేయర్‌గా పనిచేసినప్పుడు జర్నలిస్టుల సంక్షేమానికి శాయశక్తులా కృషి చేశానని ఆమె గుర్తుచేశారు.

**ప్రెస్ క్లబ్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు 3కే రన్**

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్‌మీట్ -2024 ప్రారంభం సందర్భంగా తొలుత గురువారం ఉదయం7 గంటలకు హనుమకొండలోని ప్రెస్ క్లబ్ నుంచి 3కే రన్‌ను నిర్వహించారు. ఈ రన్‌ను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, జనరల్ సెక్రటరీ బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్ జెండా ఊపి ప్రారంభించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, టీయూడబ్ల్యూ జే(హెచ్) 143 వరంగల్ జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కక్కెర్ల అనిల్‌కుమార్, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికులు సంఘటితంగా ఉంటేనే అభివృద్ధి

కాజీపేట అర్బన్: కార్మికులంతా సంఘటితంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో హమాలీ సంఘం నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో హనుమకొండ జిల్లాలో సుమారు రూ.6 కోట్లు విలువచేసే భూమిని కార్మిక సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, మన తెలంగాణ



సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సంజీవ్, ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గాదరబోయిన కొమురయ్య, ఉపాధ్యక్షుడు గొంగళ్ల వెంకన్న, కార్యదర్శి సన్నబోయిన రవి, కార్యవర్గ సభ్యులు మల్లేష్, రామ్మూర్తి, కుమారస్వామి, రాములు, కొండయ్య, యాకయ్య, అంజయ్య, రాజు, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ వరంగల్ జీఎం అరుణ్‌దేవ్‌కు సన్మానం



జీఎంను సన్మానిస్తున్న కాటన్ ఇండస్ట్రీ యజమానులు

వరంగల్: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న అరుణ్ ఎస్.దేవ్ ఇటీవల జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ఈమేరకు ఆయనకు వరంగల్ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతలపల్లి వీరారావు ఆధ్వర్యంలో కాటన్ ఇండస్ట్రీస్ యజమానులు పూలబొకేలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కట్కూరి నాగభూషణం, ఉపాధ్యక్షుడు పింగిలి మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శి కట్కూరి శ్రీమన్నారాయణ, కూకట్ల సత్యనారాయణ, అరకాల శ్రీనివాస్‌రెడ్డి, దొంతుల మోహన్, వెనిశెట్టి వెంకటేశ్వర్లు, మిరుపాల బాబురావు, సత్యనారాయణరెడ్డి, పాలడుగుల రతన్ పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

### కేయూ ఫిజిక్స్ విభాగం అధిపతిగా మంజుల బాధ్యతల స్వీకరణ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం అధిపతిగా ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మంజుల గురువారం ప్రొఫెసర్ శ్రీలత నుంచి బాధ్యతలు స్వీకరించారు. 2010లో నియమితులైన మంజుల యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్‌సీసీ ఆఫీసర్‌గా పనిచేశారు. 2019 - 2021 వరకు కేయూలోని ఫిజిక్స్ విభాగంలో పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు.

### స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదానం

రామన్నపేట: ఇల్లందు జెడ్పీహెచ్ఎస్‌లోని 1995 - 96 ఎస్సెస్సీ బ్యాచ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అసోసియేషన్ సెక్రటరీ పోశాల శ్రీనివాస్ తెలిపారు. అసోసియేషన్ సభ్యుడైన నూక శ్రీధర్ కుమార్తె తనుజ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సట్ల రమేష్, మంజుల, రజిత, భవ్య పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రులను కలిసి 'అరూరి'

కాజీపేట అర్బన్: కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌లను మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు అరూరి రమేష్ గురువారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### హృద్రోగులకు వ్యాయామం తప్పనిసరి

హన్మకొండ అర్బన్: గుండె సంబంధ వ్యాధుల నివారణకు వ్యాధిగ్రస్తులు రోజూ వ్యాయామం చేయాలని హనుమకొండ సాయిబాబా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ సూచించారు. డాక్టర్ అనిల్ హార్ట్ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నగరంలోని ఏషియన్ మాల్ సమీపంలో సాయిబాబా మందిరంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ బన్న అనిల్‌కుమార్ వైద్య పరీక్ష నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చారు. సంపూర్ణ ఆరోగ్యానికి జీవన శైలిలో మార్పులు అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వి.రమేష్, రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, సిబ్బంది బోయిన రాజేష్, పూల రాజు, రాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్‌లోని ఎస్‌కే గౌడ్ స్మారక కళాభవనంలో ఎస్ఆర్ఆర్‌తోట ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆర్థిక స్థోమత లేని రోగులకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఏఎస్ఎం మంజుల, అనిత, సుధ, వీణ, పద్మ, ప్రభాకర్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న ఒంటరి మహిళ మృతి

మడికొండ: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన మడికొండలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట మండలం మడికొండలోని హిల్స్ కాలనీకి చెందిన వరికుప్పల అనసూర్య(45) ఒంటరిగా జీవిస్తోంది. 15 ఏళ్ల క్రితం ఆమె భర్త మల్లేశం మృతి చెందాడు. బుధవారం క్రిమిసంహారక మందు తాగగా, స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందారు. మృతురాలి తమ్ముడు గుంజె రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజబాబు తెలిపారు.

## ఎంపీ కడియం కావ్యకు సన్మానం

వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని 46, 64వ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. మడికొండలో నెలకొన్న డంపింగ్ యార్డు సమస్య, గ్రామంలోకి భారీ వాహనాలు రాకపోకలతో కలిగే ఇబ్బందులు పరిష్కరించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, మాజీ ఉప సర్పంచ్ బైరి కొంరయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు దువ్వ విజయ్ తదితరులు పాల్గొన్నారు. కనకదుర్గ కాలనీలోని కడియం స్వగృహంలో కాజీపేట పట్టణానికి చెందిన నాయకులు ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మద్దెల శోభారాణి, తొట్ల రాజు యాదవ్, సందెల విజయ్ కుమార్, సత్యవరం మధుకర్, ఇమ్మడి బాబు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్